క్లుప్తంగా

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రోలుగుంట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో మండలంలోని బి.బి. పట్నం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం 'మీలో ఎవరు రామానుజం'అనే అంశంపై విద్యార్థులకు హెచ్ఎం ఎస్ని అప్పారావు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కుసర్లపూడి, కొమరవోలు, బుచ్చింపేట, బీబీ పట్నం నుంచి 46 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరిశీలకులుగా రాష్ట్ర సాంస్కృతిక మండలి నుంచి జి.సాంబశివరావు, ఎస్.అప్పారావు, సుబ్బారావు, రమేష్ పాల్గొన్నారు.

నేడు 'వేణుగోపాల స్వామి' జీడి తోట వేలం

మాడుగుల: స్థానిక అతి పురాతన వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన సుమారు 29 ఎకరాల జీడితోట ఫలసాయం పొందేందుకు బుధవారం వేలంపాట నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో ఎస్.వి.వి.సత్య నారాయణ తెలిపారు. రావికమతం మండలం గర్నికం సచివాలయం వద్ద ఉదయం 11 గంటలకు వేలంపాట జరుగుతుందన్నారు. వేలం పాటలో పాల్గొ దలచినవారు రూ.50 వేలు డిపాజిట్‌గా చెల్లించాలని చెప్పారు.

నేడు బుచ్చెయ్యపేట మండల సర్వ సభ్య సమావేశం

బుచ్చెయ్యపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ దాకరపు నాగేశ్వరిదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో సువర్ణరాజు తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశానికి 35 పంచాయతీల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గౌరవ సభ్యులు హాజరుకావాలన్నారు. ఆయా శాఖల అధికార్లు తగిన సమాచారంతో విధిగా రావాలని తెలిపారు.

మాడుగులలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న శ్రీనివాసరావు

మాడుగుల రూరల్: స్థానిక చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బొద్దు శ్రీనివాసరావు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పడాల కొండలరావు, మండల పార్టీ అధ్యక్షుడు మైచర్ల జగ్గారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడబండి రాజు, ఏసురాజు, బాలిబోయిన అప్పారావు యాదవ్, ఎ. దనుంజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు.

కేజే పురం పీహెచ్‌సీలో..

కేజే పురం పీహెచ్‌సీలో సెమీ క్రిస్మస్ వేడుకలను సీహెచ్‌ఓ సీహెచ్. పుష్పమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్యాధికార్లు ప్రసాదపాత్రుడు, లీలాప్రసాద్, పాస్టర్ జోసఫ్, బుడబండి రాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేలుకొలుపుల సందడి

మాడుగుల: ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం కావడంతో గ్రామాల్లో ఆధ్యాత్మికోత్సవ వెల్లివిరిస్తోంది. వేకువజామున రామాలయాల్లో విష్ణు రాధన అనంతరం హరి భజనలు చేస్తూ గ్రామాల్లో మేలు కొలుపులు నిర్వహిస్తున్నారు. మండలంలో మాడుగుల, ఎం. కోడూరు, ఒమ్మలి, కింతలి, కింతలి వల్లాపురం, సత్యవరం, జంపెన, వీరనారాయణం తదితర గ్రామాల్లో మేలుకొలుపు నిర్వహిస్తున్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న సన్యాసినాయుడు

చోడవరం: గోవాడ సుగర్స్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి.వి.సన్యాసినాయుడికి ఉత్తమ పురస్కారం లభించింది. అనకాపల్లి ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీలో జరిగిన కిసాన్ మేళాలో ఈ పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. 35ఏళ్ల పాటు సుగర్ పరిశ్రమలో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించడమే కాను ఎండీ సన్యాసినాయుడికి 2023 యు.వి. రాఘవేంద్రరావు ప్రతిష్టాత్మక అవార్డును ఆయన అర్ఏఆర్ఎస్ అధించింది. సన్యాసినాయుడికి అవార్డు రావడంపై రైతులు, కార్మికులు హర్షం వ్యక్తంచేశారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7997958337, 7075709854, 7997958336
సాక్షి



సంతోషాల లోగిళ్లు





ఇప్పటి వరకు నివాసం ఉంటున్న గిరిజన పూరిళ్లు



నిర్మాణం జరుగుతున్న జగనన్న ఇళ్లు

- గిరి గ్రామానికి మహర్దశ
- ఊళ్లో అన్ని కుటుంబాలకు ఒకే సారి ఇళ్లు మంజూరు
- ఇప్పటి వరకు 75 శాతం పనులు పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న చంద్రయ్యపాలెం వాసులు

గ్రామంలో వివరాలు

మొత్తం కుటుంబాలు	గ్రామానికి మంజూరైన ఇళ్లు	శ్లాబ్ వేసిన
16	16	06
ఇప్పటి వరకు పూర్తయినవి	శ్లాబ్ లెవెల్లో ఉన్నవి	
02	08	

ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రూ. 13.70 లక్షలు

గొలుగొండ: చంద్రయ్యపాలెం.. గొలుగొండ మండలంలో మారుమూల గిరిజన గ్రామం. ఇక్కడ 16 కుటుంబాలు గత 60 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నాయి. ఈ గ్రామంలో ఆరు నెలల వరకు ఒక్క పక్కా గృహం కూడా లేదు. పూరిళ్లలోనే ఇక్కడున్న గురువులు ఇన్నేళ్లుగా గిరిజనులు నివాసం ఉంటున్నారు. ఇటువంటి సమయంలో స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో ఊరంతా నిర్మాణ పనులు చకచకా జరుగున్నాయి.

30 ఏళ్ల పాటు పోరాటం

చంద్రయ్యపాలెం.. పాతమల్లంపేట పంచాయతీ శివారు గ్రామం. ఇక్కడ ఎన్నో సంవత్సరాల నుంచి గిరిజనులు నివాసముంటున్నారు. వీరంతా కొండపోడు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. తమకు ఇళ్లు మంజూరు చేయాలని 30 ఏళ్లుగా వీరు పోరాటం చేస్తున్నారు. పలు మార్లు రోడ్లపై ఆందోళన చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వీరి బతుకుల్లో మార్పురాలేదు. ఇళ్లు మంజూరు చేయాలని ఎన్నిసార్లు అధికారులకు, నాయకులకు దరఖాస్తులు చేసుకున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. రెండు, మూడు ఇళ్లు మాత్రమే ఇస్తామని చెప్పేవారు. ఊరంతటికీ ఇళ్లు ఇచ్చేందుకు ఎవరూ ముందుకురాలేదు.

ఒకేసారి 16 ఇళ్లు మంజూరు

2019 ఎన్నికల సమయంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఈ గ్రామంలో ప్రచారం చేశారు. అప్పట్లో ఇళ్లు మంజూరు చేయాలని గిరిజనులు వేడుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అర్హతను బట్టి ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. 2023 గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించే సమయంలో ఎమ్మెల్యే ఈ గిరిజన గ్రామాన్ని సందర్శించారు. వెంటనే గృహ నిర్మాణశాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే 16 కుటుంబాలకు ఒకే సారి ఇళ్లు మంజూరు చేయించారు.

చకచకా నిర్మాణాలు

ఇళ్లు మంజూరు కావడంతో గిరిజనులు పోటీ పడి నిర్మాణం చేసుకుంటున్నారు. 16 ఇళ్ల పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రతి లబ్ధిదారునికి గృహ నిర్మాణశాఖ అధికారులు వెంటనే బిల్లులు మంజూరు చేస్తున్నారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చాలా ఆనందంగా ఉంది



ఇప్పటి వరకు మా గ్రామంలో ఒక్క పక్కా ఇల్లు కూడా లేదు. ఇప్పుడు ఊరంతా పక్కా ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే ఇళ్లు మంజూరు చేశారు. ప్రతి కుటుంబం ప్రభుత్వం ఇచ్చిన నిధులతో చకచకా ఇల్లు నిర్మించుకుంటోంది.

– దేముడు, చంద్రయ్యపాలెం

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



మాకు ఇళ్లు మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఊరంతా రుణపడి ఉంటాం. జగనన్న ప్రభుత్వంలో ఇల్లు కట్టుకోవడం సంతోషంగా ఉంది. ఇటువంటి ప్రభుత్వం ఎన్నడూ చూడలేదు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మా వంక చూసిన వారు లేరు. కేవలం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇళ్లు మంజూరయ్యాయి. మా కష్టాలు తీరాయి.

– రుత్తల రాజు, చంద్రయ్యపాలెం

బిల్లులు వెంటనే చెల్లిస్తున్నాం



ఇళ్ల నిర్మాణాలు చేసుకున్న వారికి వెంటనే బిల్లులు చెల్లిస్తున్నాం. గిరిజనుకు ఇబ్బందులు లేకుండా దగ్గరుండి ఇళ్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఫోన్ సమాచారంతో గ్రామంలో పర్యటించి స్టేజీలు బట్టి నిధులు వెంటనే ఇస్తున్నాం. ఇప్పటి వరకు 75 శాతం పనులు జరిగాయి.

– మధు, హౌసింగ్ ఏఈ

యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ

- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి కొత్తవీధి మీదగా పెదబొడ్డేపల్లిలోని బోడకొండ రోడ్డును కలుపుతూ రూ.6 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ తెలిపారు. దానబ్బాయి కళాశాల సమీపంలో రహదారి విస్తరణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. అంతకు ముందు ఆయన ఆర్ఆండ్ ప్రతినిధులతో మాట్లాడి విస్తరణకు అవసరమైన భూమిని ఇచ్చేలా ఒప్పించారు. గత ఏడాది డిసెంబర్‌లో రోడ్డు పనులకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే ఈ రోడ్డును 30 అడుగులకు విస్తరించాలని నిర్ణయించిన ఎమ్మెల్యే గణేష్ పనులు మొదలయ్యేలా ప్రత్యేకంగా శ్రద్ధచూపారు. తాజాగా అవసరమైన భూమిని సేకరించే ప్రక్రియను పూర్తి చేశారు. ఇందుకు సహకరించిన కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతువర్గస్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, నాయకులు బేతిరెడ్డి విజయకుమార్, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ తదితర్లు పాల్గొన్నారు.

రైతు భరోసా అందని వారికి మరో అవకాశం

దేవరాపల్లి: రైతు భరోసా అందని కౌలురైతులు, అటవీ భూ సాగుదారులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని మండల వ్యవసాయ అధికారి వై.శాంతమ్మ తెలిపారు. ఈ మేరకు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇంకా మిగిలి ఉన్న కౌలు రైతులు, అటవీ భూ సాగుదారులు సమీప రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

ముందస్తుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



పీడీ పాలెంలో కేక్ కట్ చేసి, తినిపిస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



తాండవలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ చినతల్లి



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి



విద్యార్థులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న శ్రీనివాసరావు

బుచ్చెయ్యపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పొట్టిదొరపాలెంలో ముందస్తుగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొని కేక్ కట్ చేసి స్థానికులకు స్వీట్లు పంచిపెట్టారు. ఎంపీపీ దాకరపు నాగేశ్వరి, వి.వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమ్మ, సర్పంచ్ దరిమిశెట్టి యశోద అప్పలనాయుడు,జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జోగా కొండబాబు,యువకులు సోమేష్,ప్రసాద్,గణేష్ పాల్గొన్నారు.

నాతవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ముందస్తుగా ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తాండవ రిజర్వాయర్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమావేశమయ్యారు. తాండవ ప్రాజెక్టు దిగువున ఉన్న శ్రీ సల్లకొండమ్మతల్లి ఆలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. నాతవరం, తాండవ, సరుగుడు చర్చి పాస్టర్లతో ప్రార్థనలు నిర్వహించారు. గిరిజన మహిళా సర్పంచ్ సామల చింతల్లి సీఎం జన్మదిన వేడుకల కేక్ కట్‌చేశారు. అనంతరం సుమారు 150 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గురువారం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో నియోజకవర్గ స్థాయిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు చెప్పారు. మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ,ఎంపీటీసీ సభ్యులు తమరాన లోవకృష్ణ, పల్లి రాంబాబు,సుర్లఅప్పయ్యనాయుడు పాల్గొన్నారు.

నేడు ఎ.కోడూరులో..

కె.కోటపాడు: మండలంలోని ఎ.కోడూరులో సీఎం జగన్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. ఈవేడుకల్లో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పాల్గొని జన్మదిన కేకును కట్ చేయనున్నారని చెప్పారు. ఎ.కోడూరులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో బంక్ నిర్మాణ భూమి పూజా కార్యక్రమంతో పాటు ఎ.కోడూరు హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నున్నట్టు ఎంపీపీ తెలిపారు.

మాస్క్‌లతో విద్యార్థుల శుభాకాంక్షలు

మాడుగుల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాస్క్‌లు ధరించి దేవరాపల్లి మండలం ఎన్.గజపతినగరంలో విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ఫెడరేషన్ సంఘ సభ్యుడు చిరికి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

పేదలందరికీ కార్పొరేట్ వైద్యం



లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్



వారాదలో ఆరోగ్యశ్రీ గుర్తింపుకార్డులను అందజేస్తున్న అనురాధ, జగన్‌మోహన్

నర్సీపట్నం: పైసా ఖర్చు లేకుండా పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిధిని పెంచిందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి సచివాలయంలో పేదలకు ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి వ్యాధి బారిన పడినా కార్పొరేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని చెప్పారు. డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరిన్ని మెరుగులు దిద్ది, పేదలకు వైద్య సేవలను మరింత చేరువ చేశారన్నారు. ఆరోగ్యశ్రీపథకం పరిధిని రూ.25 లక్షలకు పెంచడం పేదలకు గొప్ప వరమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణ, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనువాసరావు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపుతో అందరికీ మేలు

మాడుగుల రూరల్: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద మంజూరు చేసే నిధుల పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం వల్ల అందరికీ మేలు జరుగుతుందని స్థానిక ఎంపీపీ వేమవరపు రామధర్మజ తెలిపారు. కె.జె.పురం సచివాలయం వద్ద బుధవారం కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో జగనన్న ఆరోగ్య సురక్ష పేజీ–2 కింద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో మీనాకుమారి, కె.జె.పురం వైద్యాధికారులు ప్రసాదుపాత్రుడు, లీలాప్రసాద్, సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కాళ్ల రాము, పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి.హెచ్. పుష్పమ్మ పీహెచ్ఎన్ అంబిక తదితరులు పాల్గొన్నారు.

వారాదలో ..

కె.కోటపాడు : వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25లక్షలకు పెంచి ప్రతి ఒక్కరిలో సీఎం జగన్ ఆరోగ్యంపై ధీమాను కల్పించిందని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. మండలంలోని వారాద గ్రామస్తులకు కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను బుధవారం వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు మరింత మెరుగైన వైద్యం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్రపాటు సాయమ్మ, వైస్ ఎంపీపీ లెక్కల నాగవిజయలక్ష్మి, గొర్రపాటు వెంకటరావు, లంకవానిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి శైలజ, హెల్త్ సూపర్‌వైజర్ జి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అడ్డుకునేందుకు టీడీపీ కుట్రలు

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



పీడీ పాలెంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న విప్ ధర్మశ్రీ



తోటకూరపాలెంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కుతంత్రాలు పన్నుతున్నారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. బుధవారం రాత్రి పొట్టిదొరపాలెంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఆ పార్టీ నాయకుల జేబులు నింపుకొనే పనులపైనే దృష్టి సారించారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులు, మహిళలను టీడీపీ నాయకులు మోసం చేశారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అర్హతను బట్టి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాకరపు నాగేశ్వరి దేవి, వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమ్మ రి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా కొండబాబు,సర్పంచ్ యశోద అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ గండెం రాజు, ఉప సర్పంచ్ గుడ్డేటి శ్రీను, నాయకులు మహదేముడు, మజ్జి సోమేష్, ఒడ్డి గణేష్, నాగేశ్వరరావు,సుంకరి ప్రసాద్ పాల్గొన్నారు.

అందరి సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

రావికమతం : రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పని చేస్తున్నట్టు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. మండలంలోని తోటకూరపాలెం గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మశ్రీ మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ప్రతి కుటుంబానికి జరిగిన మేలును వివరించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు బోర్డుగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఎంపీపీ పైల రాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, నాయకులు కంచిపాటి జగన్నాథరావు, రొబ్బిల బాబు నాయుడు, గంటా ఈశ్వరరావు పాల్గొన్నారు.

77 మందికి కంటి వైద్య పరీక్షలు

- ఆపరేషన్లకు 37 మంది ఎంపిక



దేవరాపల్లిలో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది

దేవరాపల్లి: స్థానిక పీహెచ్‌సీలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఈ.పూజ్య మేఘన ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 77 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 37 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి, శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి తరలించారు. ఈ కంటి వైద్య శిబిరంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ సత్యవతి కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది కె.భవానీ, శంకర్ ఫౌండేషన్ క్యాంప్ కోఆర్డినేటర్ సీహెచ్. అశ్వినీకుమార్, సర్పంచ్, డేవిడ్, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా సమష్టి కృషి

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



చెన్నపోలులో మాట్లాడుతున్న విప్ ధర్మశ్రీ

చోడవరం: వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతం చేసేందుకు గ్రామస్థాయి నాయకులు సమష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని చెన్నపోలులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ధర్మశ్రీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ మాడెద్ద శంకర్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి దన్నిన వెంకటరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, ఎంపీటీసీ కంచిపాటి దేవి, పార్టీ నాయకులు కంచిపాటి రమేష్ పాల్గొన్నారు.

భారీ మంచినీటి పథకం పరిశీలన

జన్నవరం గ్రామానికి మంచినీటి సరఫరా చేసేందుకు రూ.13 కోట్లతో జన్నవరం కొండపై నిర్మించిన భారీ మంచినీటి పథకాన్ని ధర్మశ్రీ పరిశీలించారు. నిర్మాణపనులు పూర్తికావడంతో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈతో ఈఈకృష్ణన్‌కు ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కనకమ్మ, జన్నవరం సర్పంచ్ కోసం సన్యాసిరావు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి



కొండలరావును సన్మానిస్తున్న నాయకులు

మాడుగుల రూరల్: రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ కానాపతి కొండలరావు తెలిపారు. మండలంలోని వి.వి.అగ్రహారంలో బుధవారం ఆయనను ఘనంగా సన్మానించారు. స్థానిక పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోరుకొండ వెల్లంనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఎంపీపీలు రాజాబాబ్, కొత్తపల్లి శ్రీనివాస్, ఎం.కోడూరు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లపల్లి రాజేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కొత్తకోటలో చురుగ్గా రోడ్డు విస్తరణ పనులు

రావికమతం : కొత్తకోటలో చేపట్టిన రోడ్డు విస్తరణ, ఆక్రమణల తొలగింపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 14న ఈ పనులు ప్రారంభమయ్యాయి. కొంత మంది వ్యాపారులు, భవన యజమానులు అడ్డంకుల కారణంగా కాస్త ఆలస్యమైంది. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఈ పనులను పరిశీలించి ఇరువైపులా 30 అడుగుల చొప్పున విస్తరణ పనులు చేపట్టాల్సిందిగా అధికారులకు, నాయకులకు ఆదేశాలు ఇచ్చారు. ఆర్అండ్‌బీ, రెవెన్యూ అధికారులు రోడ్డు విస్తరణకు కొలతలను నిర్వహించారు.